ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరగాలి

కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెరగాలని, నేడు గురువారం జిల్లావ్యాప్తంగా ఎన్రోల్ మెంట్ డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. డిజిటల్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, వీఆర్ఓలు, ఉపాధ్యాయులు ఎన్రోల్ మెంట్ డ్రైవ్ లో పాల్గొనాలన్నారు. గతేడాదితో పోలిస్తే ఈఏడాది 4,132 మంది 1వ తరగతి విద్యార్థులు తక్కువగా ఉన్నారని,వాటిని డ్రైవ్ ద్వారా భర్తీ కావాలని తేల్చిచెప్పారు. ఇప్పటికే పాఠశాలల్లో చేరి ఆన్ లైన్ నమోదు కాని వివరాలను రానున్న రెండు రోజుల్లో పూర్తిచేయాలన్నారు. ఇందుకు తల్లితండ్రులకు అర్ధమయ్యే రీతిలో అవగాహన కల్పించాలని, డ్రాప్ అవుట్ విద్యార్థులను కూడా బడిలో చేర్పించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని అన్నారు. దీంతోపాటు కార్యాలయ సమావేశ మందిరంలోనే తల్లికి వందనం కార్యక్రమంపై విద్యాశాఖాధికారులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో పాటు అన్ని వసతులు కల్పించడం జరిగిందని అన్నారు. అలాగే ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, షూస్, నోట్ బుక్స్ వంటి కిట్లతో పాటు తల్లికి వందనం, మధ్యాహ్న భోజన పథకం వంటివి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంగతిని కలెక్టర్ గుర్తు చేశారు. ఇటువంటి తరుణంలో ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో అడ్మిషన్లు పెరగాలని, ఆ దిశగా తల్లితండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలలో చేరే ప్రతి విద్యార్థికి పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబర్ (పెన్) కేటాయించాలని, ఆ నెంబరు ఉంటేనే విద్యార్థి రిజిస్టర్ అయినట్లవుతుందని తెలిపారు. తద్వారా తల్లికి వందనం వర్తిస్తుందని, ఇందుకు అవసరమైన ధ్రువపత్రాలు పొందాలని, లేనియెడల వాటికి దరఖాస్తు చేయించి పెన్ పొందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితిల్లో జూలై 1నాటికి ఈ ప్రక్రియ పూర్తికావాలని అన్నారు.ఈనెల 26న నిషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని గురువారం జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంతోపాటు మండలాల్లో మునిసిపాలిటీ పరిధిలో భారీ ఎత్తున నిర్వహించాలని అన్నారు. యువత, మహిళలు, ప్రజలు, కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. మాదక ద్రవ్యాలు, మత్తు మందుల జోలికి యువత వెళ్లకుండా విస్తృత అవగాహన కల్పించడంలో భాగంగా చేపట్టడం జరుగుతోందని ఆయన వివరించారు. ప్రతి మండల, మునిసిపల్ పరిధిలో సాయంత్రం 4 గం.ల నుంచి నిషా ముక్త్ భారత్ ర్యాలీని నిర్వహించాలని అన్నారు. ర్యాలీ అనంతరం మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈసమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి నాగేశ్వరరావు,నోడల్ అధికారి డి.మంజులవీణ, ఐసీడిఎస్ పీడీ టి.కనకదుర్గ, ఎంఈఓలు, కళాశాలల ప్రిన్సిపాల్స్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సింహాచలం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. సింహాచలం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్ష కాలం ప్రారంభం కావడం వల్ల సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యల్లో భాగంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వాతావరణ మార్పులతో వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు దృష్టి ఉంచి మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల జలుబు, దగ్గు, జ్వరం వంటి సీజన్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతి పాఠశాలల్లో విద్యార్థులకు కాచిన నీటిని అందించాలని చెప్పారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గోరపాడు కొండలపై ఏనుగులు గుంపు సంచారం

విశాలాంధ్ర-సీతంపేట: మండలం చినబగ్గ పంచాయతీ గోరపాడు కొండలపై ఏనుగులు గుంపు సంచారిస్తున్నాయి అని అటవీ శాఖ బీటు అధికారి దాలినాయుడు తెలిపారు. కొండ సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఏనుగులను కవ్వించ వద్దు అని అవగహన కల్పించారు. చినబగ్గ సర్పంచ్ నీలయ్య మాట్లాడుతూ ఏనుగులు గుంపు ప్రతీ ఏడాది సీతంపేట ఏజెన్సీలో అటవీ పంటలు ధ్వాంసమ్ చేస్తున్నాయి అని తాము ఆర్థికంగా నష్టపోతున్నాం అని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం స్పందించి ఏనుగులను మన్యం ప్రాంతం నుంచి తరలించాలని కోరారు.

జులై 9 దేశ వ్యాప్త సమ్మె -లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

విశాలాంధ్ర-సీతంపేట: 2025 జులై దేశవ్యాప్త 9 సమ్మె జయప్రదం చేయాలని సీతంపేట జీపుయాత్ర వచ్చింది. కార్మికులు హక్కులు హరించే 4లేబర్ కోడ్స్ రద్దు చెయ్యాలి అని, కార్మికులకు రూ 26000/జీతం చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈజీపు యాత్రలో పాల్గున్న సీఐటీయూ నాయ కులు డి. రమణ రావు, వై. మన్మధరావు, వి.ఇందిర, కె. రాము, యన్.హిమ ప్రభ, కె. గౌరీ, జి. జ్యోతి, పాల్గొన్నారు.

27న సుపరిపాలన కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం: సుపరిపాలన కార్యక్రమంను ఈనెల 27న శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. బుధవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. శుక్రవారం 10.30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆయన చెప్పారు. జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధకశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని,రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జిల్లాలోని ఎమ్మెల్యేలు బోనెల విజయ్ చంద్ర, తోయక జగదీశ్వరి, నిమ్మక జయకృష్ణ తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ఈసమావేశంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథరావు, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర రాజు, జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారిగా పి. సింహాచలంతదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థులు విద్యకు దూరం

ఉపాధ్యాయుడు లేక మూతబడ్డ పాఠశాల

ఆందోళన చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని సొవ్వ పంచాయితీ పనస వలస గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికున్నత పాఠశాల పున :ప్రారంభమై రెండు వారాలు దాటినప్పటికీ కూడా పాఠశాలలో ఉపాధ్యాయుడిని నియమించక పోవడంతో పాఠశాలలో విద్యానభ్యాసిస్తున్న 32 మంది విద్యార్థులు పూర్తిగా విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. వారాలు దాటిపోతున్న ఇప్పటివరకు ఉపాధ్యాయుడు నియమించకపోవడం వల్ల పిల్లల భవిష్యత్తు ఏమైపోద్దోని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై విద్యాశాఖ అధికారులు దృష్టి సారించి పనస వలస గ్రామానికి ఉపాధ్యాయుని నియమించాలని, లేదా పాతవారినే కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఎవరిపైనా నాకు వ్యక్తిగత కక్షలులేవు

మున్సిపల్ ఆర్వో ఆవేదన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నాకు రావలసిన మెడికల్ రియంబర్స్మెంట్ ఇప్పించాలని కోరానే తప్ప, మున్సిపల్ కార్యాలయంలోని నా సహచర ఉద్యోగులపై నాకు ఎటువంటి కక్ష సాధింపులు లేవని మున్సిపల్ రెవెన్యూ అధికారి డి.రూబెన్ ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోండి అన్న వార్తకు ఆయన స్పందిస్తూ వివరణ ఇచ్చారు. నా కుమారుడు ఫిబ్రవరి నెలలో ప్రమాదానికి గురై వైద్య సేవలు పొందుతున్నాడని, వైద్యానికి అవసరమైన నగదును అప్పుగా తీసుకువచ్చి వైద్యం చేయించడం జరుగుతుందని నా కుమారునికి వైద్యానికైన మెడికల్ రీయంబర్స్మెంట్ ఇప్పించాలని కోరుతూ 130 రోజులుగా ఫైల్ చేయమని సగటు ఉద్యోగిగా కార్యాలయంలోని సంబంధిత విభాగాల సిబ్బందిని కోరడం జరిగిందని ఈ విషయంపై సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో నా యొక్క మెడికల్ రీయంబర్స్మెంట్ ఇప్పించమని కోరేనిమిత్తం వినతిపత్రం అందించే ప్రక్రియలో సిబ్బందికి నాకు స్వల్ప ఘర్షణ జరిగిందే తప్ప నా సహచర సిబ్బందిపై నాకు ఎటువంటి కక్ష సాధింపులు లేవని పేర్కొన్నారు. ఒక మున్సిపల్ ఉద్యోగిగా గ్రీవెన్స్ లో దరఖాస్తు చేసి వారు ఇచ్చిన సమాధానం ప్రకారం జిల్లా ఉన్నతాధికారులకు మెడికల్ రీయంబర్స్మెంట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు వీలుంటుందని అభిప్రాయ పడ్డానే తప్ప నాకు ఎవరి పైన ఎటువంటి వ్యక్తిగత కక్ష లేదన్నారు.ఈ కార్యాలయంలో పనిచేసే ఒక ఉద్యోగిగా మెడికల్ రియంబర్స్మెంట్ పొందేందుకు 130 రోజులు గడిచిందనీ సదరు ఉద్యోగిగా నా సహచర ఉద్యోగులు ఈ విషయాన్ని గమనించకపోవడం అన్యాయమని అసహనం వ్యక్తం చేశారు.

డిడిఆర్ఎఫ్ఓ గా సింహాచలం



విశాలాంధ్ర-బెలగాం: జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారిగా పి.సింహాచలం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఎ.శ్యామ్ప్రసాద్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో విపత్తులు, వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సూచించారు. జిల్లాలో ఉన్న నాలుగు అగ్నిమాపక కేంద్రాల పరిస్థితి, సిబ్బంది, మౌలిక సదుపాయాలను గూర్చి ఆరా తీశారు. సింహాచలం ఇంతవరకు విశాఖపట్నంలో విధులు నిర్వహించారు. గతంలో పార్వతీపురం కేంద్రం ఫైర్ ఆఫీసర్గా ఆయన విధులు నిర్వహించారు. ఇంతవరకు ఇక్కడ విధులు నిర్వహించిన కె. శ్రీనుబాబు శ్రీకాకుళం కేంద్రంకు బదిలీ అయ్యారు.

నేడు నిషా ముక్త్ భారత్ ర్యాలీ



విశాలాంధ్ర-పార్వతీపురం: నిషాముక్త్ భారత్ కార్యక్రమాన్ని గురువారం జిల్లాలో పెద్దఎత్తున చేపట్టాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంతోపాటు మండలాల్లో భారీఎత్తున నిర్వహించాలన్నారు.మాదక ద్రవ్యాలు, మత్తు మందుల జోలికి యువత వెళ్లకుండా విస్తృత అవగాహన కల్పించడంలో భాగంగా జరుగుతోందని ఆయన వివరించారు. నిషాముక్త్ భారత్ కార్యక్రమంపై ర్యాలీని మధ్యాహ్నం 3 గంటల నుండి నిర్వహించాలన్నారు. పార్వతీపురం పట్టణంలో కాంప్లెక్స్ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం కార్యాలయ సెల్లార్ సమావేశ మందిరంలో సమావేశం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈసమావేశంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డి.ఆర్.డి.ఏ పీడీ ఎం సుధారాణి, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథరావు, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర రాజు పాల్గొన్నారు.

28న సాలూరులో జాబ్ మేళా

కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



విశాలాంధ్ర-సాలూరు: సాలూరు శ్రీ సత్యసాయి డిగ్రీ కళాశాలలో ఈ నెల 28న ఉదయం 9.00గం.లకు జాబ్ మేళా జరగనుందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. నిరుద్యోగ యువత జాబ్ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, ఏదైనా డిగ్రీ చదువుకొని 18 నిండి 28 ఏళ్లు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాకు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు జూన్ 28వ తేదీ అనగా శనివారం ఉదయం 9.00 గం.ల నుంచి శ్రీ సత్యసాయి డిగ్రీ కళాశాల, సాలూరులో జరిగే జాబ్ మేళాకు హాజరుకావచ్చని చెప్పారు. ఈ జాబ్ మేళాలో 12 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలోకి ఎంపిక చేసుకోవడం జరుగుతుందని వివరించారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు తమ వివరాలను https://naipunyam. ap.gov.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబరుతో పాటు బయో డేటా, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఆ రోజు ఉదయం 9.00గం.లకు హాజరు కావాలని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు 94947 77553, 73825 59022 మొబైల్ నెంబర్లను సంప్రదించవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

నైరుతి రుతుపవనాల కారణంగా

మన్య ప్రాంతంలో విస్తారంగా వర్షాలు

చిరుజల్లులతో చిత్తడిగా మారిన గిరి గ్రామాలు

విశాలాంధ్ర-చింతపల్లి: నైరుతి రుతుపవనాల ప్రభావంతో గడచిన నాలుగు రోజులుగా మన్యంలో కురుస్తున్న వర్షాల కారణంగా జనజీ వనం స్తంభించిపోయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న చినుకులతో మన్య ప్రాంతం చిత్తడిగా మారింది. దీంతో మన్యంలో జరిగే వారపు సంతలు వెల వెల బోయాయి. అదే క్రమంలో బుధవారం చింతపల్లిలో ఉదయం నుంచి విడువకుండా కురుస్తున్న చినుకులతో స్థానికులే గాక వారపు సంతకు వచ్చిన చిరు వ్యాపారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ రుతుపవనాల ప్రభావం మరో కొన్ని రోజులు ఇదేవిధంగా కొనసాగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

కొండకించంగి మంచినీటి సమస్య పరిష్కరించిన ఎంపీడీవో

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-జీకే వీధి: మండలం జర్రెల పంచాయతీ పరిధి కొండకించంగి గ్రామానికి మంచినీటి,రోడ్డు సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేయగా, విశాలాంధ్ర సమస్యను వెలుగులోకి తీసుకువచ్చింది. వార్తకు స్పం దించిన ఎంపీడీవో కొండ కించంగి గ్రామానికి మంచినీటి కోసం 7.5 లక్షలు రూపాయలు మంజూరైదని, జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులు జరుగుతాయని తెలి పారు. గ్రామానికి మంచినీటి బోరు వేశామని, త్వరలో గ్రామానికి ఇంటింటికి నీటి కొళాయిలు కనెక్షన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

నిలిచిన డ్రేనేజి పనులతో అవస్థలు

పాఠశాలకు వెళ్ళలేక విద్యార్థులు, టీచర్స్ అష్టకష్టాలు

జాతీయ రహదారి నిర్మాణ సంస్థ రోడ్డు కాంట్రాక్టర్ల నిర్వహాకం

విశాలాంధ్ర-కొయ్యూరు: జాతీయ రహదారి నిర్మాణ సంస్థ చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా గత ఏడాది లో పెద్ద మాకవరం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను అనుకుని ఎన్ హెచ్ 516 హైవే రోడ్డు ను పాఠశాల గేట్ పక్కనుండే డ్రేనేజి నిర్మించారు. ఈ డ్రేనేజీ పనులను పూర్తి చేయకపోవటంతో పాఠశాల లోపలకు వెళ్లే మార్గంతో పిల్లలు, ఉపాధ్యాయులు, పలువురు తల్లితండ్రులు దీన్ని దాటి వెళ్ళలేక తీవ్ర అవస్థలు పడుతున్నట్టు తెలిపారు. ఈ పనులను గత 4నెలలుగా పూర్తి చేయక నిలిపేశారు. హైవే కాంట్రాక్టర్ దాదాపు డ్రైన్ చాలా వరకు పూర్తి చేసి పాఠశాల గేటు కు ఎదురు భాగం వద్దనే నిర్మించకుండా డ్రేనేజీ అర్ధంతంగా వదిలేశారు. దీంతో డ్రేనేజీ నిర్మించాల్సిన ప్రదేశం గేట్ కు తిన్నంగా ఉండటంతో 10 అడుగుల మేరా పిల్లలు, ఉపాధ్యాయులు నిత్యం దిగి వెళ్ళలేక నా నా అవస్థలు పడుతున్నట్టు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత 4నెలలగా ఇదే పరిస్థితి ఉండగా, ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఈ డ్రైనేజీ ప్రదేశ ప్రాంతంలో జారిపోవటంతో లోపలకు వెళ్ళలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నట్టు చెబుతున్నారు. అలాగే పాఠశాలకు, విద్యార్థులకు కావలసిన సామాగ్రిని తరలించేందుకు కూడా అష్ట కష్టాలు పడుతున్నామని హాస్టల్ నిర్వాహకులు తెలిపారు.తక్షణమే సంబధిత హై వే కాంట్రాక్టర్ స్పందించి డ్రైనేజీ ప్రాంతంలో పిల్లలు, ఉపాధ్యాయులు పడే ఇబ్బంది తొలగించాలని అర్ధంతంగా నిలిచి ఉన్న డ్రైనేజీ ని పూర్తి చేయాలని వారంతా కోరుతున్నారు.

ప్రజా సమస్యల వెలికితీతలో కీలక భూమిక పోషిస్తున్న దినపత్రిక విశాలాంధ్ర

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ, అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

విశాలాంధ్ర-చింతపల్లి: విశాలాంధ్ర దినపత్రిక ఆవిర్భవించి 72 వసంతాలు పూర్తిచేసుకుని 73వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భాన్ని పురస్క రించుకొని విశాలాంధ్ర పాఠకులందరికీ, అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీకి బాసటగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ పరుస్తున్నట్లు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ, అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, మండల కార్యదర్శి పేట్ల పోతురాజులు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి నిత్యం ప్రజల పక్షాన నిలిచిన పార్టీకి, అదే విధంగా పత్రికాముఖంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న విశాలాంధ్ర దినపత్రికను ఆదరిస్తున్న ప్రతి పాఠకునికి విశాలాంధ్ర 73వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. తెలిపారు.

న్యాయ స్థానం ఆదేశాల పాటించి 100 అడుగులు వెడల్పు తీయాల్సిందే

విశాలాంధ్ర-జి.మాడుగుల: హై కోర్టు ఆదేశాలు పాటించి మన్యం వ్యాప్తంగా అన్ని మండలాల ప్రధాన కేంద్రాల్లో రోడ్డును 100 అడుగులు వెడల్పు ప్రకీయ కొనసాగాలని మండల పెసా కమిటీ అధ్యక్షుడు లకే రామకృష్ణ, కార్యదర్శి కె.శ్రీను డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. రాజకీయ నాయకులకు తలొగ్గకుండా రంపచోడవరం, నేరేడిమిల్లి ప్రాంతాల మాధిరి ఈ ప్రక్రీయ కొనసాగించాలని డిమాండ్ చేశారు. పర్యాకంగా దినదిన అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతాల్లో రహదారి ఇరువైపుల అక్రమ నిర్మాణాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పెసా కమిటీ నాయకులు సాగిన బాలక్రిష్ణ, బోనంగి సూరిపడాల్ తదితరులు పాల్గొన్నారు.

అండంగిసింగి, రాళ్లగెడ్డ బ్రిడ్జిలు నిర్మించాలి

విశాలాంధ్ర-జి.మాడుగుల: మండలంలోని కుంబిడిసింగి పంచాయతీకి పోవు మార్గంలో అండంగిసింగి, రాళ్లగెడ్డకు వంతెనలు నిర్మాణాలు చేపట్టాలని ఆ ప్రాంత గిరిజనులు కోరుతున్నారు. బుధవారం వారు ఇక్కడి విలేకరులలో మాట్లాడుతూ.. ఏళ్ల నాటి నుంచి ఈ రెండు బ్రిడ్జిలు లేక సుమారుగా 8 గ్రామల గిరిజనులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన చెందారు. వర్షా కాలంలో అటవీ ఉత్పత్తులు వారపు సంతకు తరలించలన్న, నిత్యవసర, అత్యవసరాల సేవలకు దూరంగా జీవించాల్సి వస్తుందని వాపోయారు. అలాగే నీటి ధృతికి వర్షకాలంలో ఉపాధ్యాయులు హాజరుకాకపోవడంతో విద్యార్థులు చదువులకు దూరమవతున్నరని అన్నారు. గత వర్షకాలంలో జిల్లా కలెక్టర్తో పాటు పాడేరు ఐటీడీఏ పీవో సైతం వంతెన నిర్మాణాలకు హామీ ఇచ్చారని ఇంత వరకు కానరలేదని ఆవదేన వెలిబుచ్చారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

గండిపడిన వంతెనలో తృటిలో తప్పిన ప్రమాదం

అండంగింగి వంతెనలో బుధవారం ఓ టిప్పర్ వాహనం ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకుంది. గత ఉడాది వర్షాలకు వంతెన గండిపడడంతో ఇరువైపుల కోతకు గురైంది. దీంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మరింత దీన స్థితికి చేరడంతో అటు నుంచి లోడుతో వవెళ్లుతున్న ఆ వాహన అదుపుతప్పింది. అదృవశాత్తు ప్రమాదం జరగక పోవడంతో అంతా ఊపిరి పల్చుకున్నారు.

ట్యాంకు ప్రారంభించి నీళ్ళివ్వడం మరిచారు



విశాలాంధ్ర-జికే వీధి : మండలంలో వంచుల పంచాయతీ ఈ కోడిసింగిలి గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ప్రభుత్వం 22 లక్షల రూపాయలతో మంచి ట్యాంకు నిర్మాణం చేపట్టి పూర్తి కాగానే సంబంధిత అధికారులు, సర్పంచ్ ప్రారంభించడం జరిగింది. కానీ మంచినీరు ఇవ్వడం మరిచారని గ్రామస్తులు తెలిపారు. ఈ కోడిసింగి గ్రామస్తులు మాట్లాడుతూ మంచినీటి ట్యాంక్ ద్వారా ఇంటింటి కొళాయిలు కనెక్షన్లు ఇచ్చి నేటి వరకు మంచినీరు ఇవ్వకపోవడం బాధాకరమని గ్రామస్తులు పేర్కొన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి మంచి నీరు సదుపాయం కల్పించాలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

కూటమి సర్కారు నిర్ణయాలు కొత్త సీసాలో పాతసార !

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ, అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

విశాలాంధ్ర-చింతపల్లి : కూటమి సర్కారు నిర్ణయాలు కొత్త సీసాలో పాత సారా అన్న చందంగా తయారయ్యాయని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ, అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ లు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ గిరిజనులకు నష్టం కలిగించే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి గత వైకాపా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే దానిని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మించే ప్రాంతాల ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించిన విషయం పాఠకులకు విధితమే అన్నారు. ఆ రోజులలో వామపక్ష పార్టీల సహా ప్రతిపక్షంగా ఉన్న తెదేపా తదితర పార్టీలు బాధిత గ్రామాల ప్రజల పక్షాన నిలిచి పోరాడిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాలలో కూటమి ప్రభుత్వాలు అధికారంలోకి రావడంతో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం నిలిచిపోతుందని తమ గ్రామాల్లో సురక్షితంగా ఉంటాయని భావించిన బాధితులకు కూటమి సర్కారు తీసుకున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ పొడిగింపు నిర్ణయం పుండు మీద కారం చల్లిన చందంగా తయారైందని, ప్రతిపక్షంలో ఉండగా ఒక విధంగానే అధికారంలోకి వచ్చాక మరో విధంగాను నిర్ణయాలు చేస్తున్న పార్టీలతో ప్రజలకు తలనొప్పులు తయారవుతున్నాయని, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కారణంగా గ్రామాలకు గ్రామాలే కనుమరుగు అయ్యే ప్రమాదం లేకపోలేదని ఈ సందర్భంగా వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో హైడ్రో పవర పాజెక్ట్ నిర్మాణం కారణంగా మండలంలోని ఎర్ర బొమ్మల పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలు కనుమరుగయ్యే ప్రమాదం లేకపోలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతం కంటే ఎక్కువగా ప్రభావం చూపేలా ఈ ప్రభుత్వ నిర్ణయాలు తీసుకోవడాన్ని ఆయన తప్పుపట్టారు.

నర్సిపురం గ్రామంలో పట్టాలిచ్చిన పేదలకు భూములు అప్పజెప్పాలి

వీరఘట్టం తహసీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా : సీపీఐ

విశాలాంధ్ర-వీరఘట్టం: వీరఘట్టం మండలం నరసాపురం గ్రామ నికి చెందిన 2008-09 సంవత్సరంలో నర్సిపురం గ్రామంలో 151 మంది నిరు పేదలకు పట్టాలు ఇచ్చినప్పటికీ భూములు అప్పాజెప్పాలేదని ఆనాటి నుంచి నేటి వరకు లబ్ధిదారులైన పేదలు అనేక పర్యాయాలు స్థానిక తహసిల్దార్ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి పాలకొండ మరియు ఉమ్మడి జిల్లా శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు చేసి చివరగా భూములు లబ్ధిదారులకు పంచుటకు సిద్ధమైన సమయంలో మరల వాయిదా పడిందని అప్పట్నుంచి ఇప్పటివరకు పేదలు పలుమార్లు తమ హక్కుగా ఉన్న భూములు కోసం ఆందోళన చేస్తూ అందులో భాగంగా బుధవారం స్థానిక వీరఘట్టం తహసీల్దార్ కార్యాలయం వద్ద అర్హులైన లబ్ధిదారులతో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ సాయి కామేశ్వరరావుకు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్, పాలకొండ నియోజకవర్గం కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొత్స మోహన్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ,వీరఘట్టం మండలం నర్సిపురం గ్రామ రెవిన్యూ పరిధిలో 2008-09 సంవత్సరంలో 151 మందికి సుమారు ఎకరం భూమి చొప్పున ఆనాటి రెవెన్యూ అధికారులు ఎంపిక చేసిన అర్హులైన పేదలకు పట్టాలిచ్చియున్నారు కానీ నేటికీ ఆ భూమిని పట్టాదారులకు పంచ లేదు.ఆ పట్టాదారులలో ఇప్పటివరకు అనేకమందికి రైతుభరోసా,బ్యాంకు రుణాలు,ఇతర ప్రభుత్వ పథకాలు అందుకొని లబ్ధి పొందుతున్నారు.పట్టాలు పేదల చేతిలో ఉన్నాయి గాని భూములను అధికారులు పేదలకి దాఖలు పరచడం లేదు.పట్టాలిచ్చిన లబ్ధిదారులకు భూములు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు అందుకు స్పందించిన తాసిల్దార్ పరిశీలన చేసి అర్హులైన లబ్ధిదారులకు తప్పనిసరిగా న్యాయం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

వ్యవసాయ అధికారి చింతల భారతి ఆధ్వర్యంలో పొలంబడి

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలం వనసభద్ర గ్రామంలో మండల వ్యవసాయ అధి కారి చింతల భారతి ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహిచారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో మేలైన వ్యవసాయం, శాస్త్రియ మెలికవులు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు గురించి రైతులకు తెలియజేసారు. వరి వేసే రైతులు వెద వేసుకుంటే ఖర్చు తగ్గుతుందని, దిగుబడి పెరుగుతుందని అన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ప్రతీ రైతు పాటించాలని, రసాయన ఎరువులు, పురుగు మందులు తగ్గించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వేసిన నవధాన్యాలు పొలంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జె. చంద్రశేఖర్, ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జి ఉర్లక నాగార్జున, ఐసిఆర్పీలు రెడ్డి సుందరరావు, దీసరి వెంకటరావు, కొండతామర అప్పలరాజు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని

చెట్లు తొలగించడం దారుణం

తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

విద్యా కమిటీ సభ్యులు ఆందోళన

విశాలాంధ్ర-డుంబ్రిగుడ: ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని తీర్మానం లేకుండా అక్రమంగా చెట్లు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూకిలోగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ సభ్యులు బుధవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ టి. సూర్యనారాయణ, వైస్ చైర్మన్ కె. అప్పలనాయుడులు మాట్లాడుతూ కిలోగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కొన్ని దశాబ్దాలుగా ఉన్న నీలగిరి సిల్వర్ చెట్లు అక్రమంగా తొలగించడం పై పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, గ్రామస్తులు తీవ్రంగా ఖండించడం అయిందన్నారు. విద్యా కమిటీ తీర్మానం లేకుండా, గ్రామసభ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని ఏకపక్షంగా చెట్లు తొలగించడం చాలా దారుణం అన్నారు. తీర్మానం చేయకుండా చెట్లు తొలగించిన వారిపై చట్టరీత్యచర్యలు తీసుకోవాలని, తొలగించిన చెట్లకు నష్టపరిహారం చెల్లించాలని పాఠశాల విద్యా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ సభ్యులు గౌరమ్మ, సుశీల, మొత్తి, మజ్జి, ఝాన్సీ రాణి, పరశురాం, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఏఓబి సరిహద్దులో అక్రమణాల పర్వం...

బలహీన పడుతున్న కరకట్ట

పట్టించుకోని ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు

విశాలాంధ్ర-కొమరాడ: ప్రభుత్వ స్థలాలు అక్రమాణాల బారిన పడుతున్న కబ్జా చేస్తున్న అధికారులు, ప్రజాప్రతితులు ఎవరు వాటి వంక తలెత్తి చూడడం లేదు. దీంతో అవకాశం ఉన్న అక్రమన దారులు ప్రభుత్వ భూములను కర కట్టులను సైతం ఏకంగా కబ్జా చేసి శాశ్వత భవనాలను శాశ్వత పంట భూములుగా మార్చేసుకుంటున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దీనికి ప్రధాన కారణమని మండలంలో చర్చ జరుగుతుంది. నాగావళి నది పరివాహక ప్రాంత ప్రజలకు రక్షణ కల్పించేందుకు గతంలో ప్రభుత్వాలు కరకట్టు ను మంజూరు చేసి పనులు ప్రారంభించారు. కునేరు నుంచి దుగ్గి గ్రామం వరకు 23 కిలోమీటర్ల మేర కర కట్టు గట్టు నిర్మాణాలు దాదాపు 80 శాతం వరకు పనులు జరిగాయి. కోట్ల రూపాయల వ్యాయామంతో చేస్తున్న పనులు సైతం చిత్రం చేసి నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి వ్యవస్థలను చిన్నభిన్నం చేస్తున్న పట్టించుకోని తిరుతన్నులపై ప్రజల నుంచి ఆందోళన వ్యక్తం అవుతుంది. కరకట్టు అవసరాల కోసం ప్రభుత్వ నిబంధనలు మేరకు రైతుల వద్ద నుంచి భూమి సేకరించి రైతులకు అప్పట్లో డబ్బులు పూర్తిగా చెల్లించారు. ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతమైన కునేరు నుంచి చోళ్ల పదం, రామభద్రపురం, పూర్ణపాడు, కొమరాడ, గుమ్మడ, కోటిపాము, కలికోట, దుగ్గి గ్రామాల వరకు నాగావళి నది పరవాక ప్రాంతం ఆనుకుని ఉంది. గత 15 సంవత్సరాల క్రితం నాగావళి నది నీటి ప్రవాహం పెరిగి గ్రామాల వైపుకు రాకుండా ఉండేందుకు రక్షణ గోడవలె కర కట్టు గట్టు నిర్మాణం చేపట్టారు. కొన్ని ప్రదేశాల్లో నిర్మాణ పనులు ఇంకా పూర్తి చేయాల్సి ఉంది. ఈ కర కట్టుకు అవసరమైన భూసేకరణ రైతులకు డబ్బులు చెల్లింపులు పూర్తిస్థాయిలో జరిగినప్పటికీ కొంతమంది రైతులు ఈ గట్టు ను సైతం కబ్జా చేసి శాశ్వత భవనాలను పంట పొలాలను సదులు చేసుకుని కబ్జా చేస్తున్నారు. దీంతో గట్టు పూర్తిగా బలహీనపడడంతో ఎప్పుడైనా నదిలోని నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగితే గట్టు బలహీనపడటం వల్ల గ్రామాల్లోకి వరదనీరు వచ్చే అవకాశం ఉందని సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఆరేళ్ల క్రితం ఒడిస్సా లో పడిన భారీ వర్షాలకు నాగావళి నది ఉగ్రరూపం దాల్చి ఏకంగా కునేరు వద్ద అంతర్రాష్ట్ర రహదారిపై వరదనీరు భారీగా చేరి రాకపోకల నిలిచిపోయాయి. అప్పట్లో కునేరు వద్ద ఉన్న కరకట్టు గట్టు ఏర్పాటు కావడంతో కునేరు గ్రామం ముంపుకు గురికాకుండా కొంతమేరకు ఈ రక్షణ కూడా అడ్డుకుందనే చెప్ప వచ్చు... ప్రస్తుతం కునేరు గ్రామం వద్ద ఈ కరకట్టుగట్టు పూర్తిగా కబ్జాకు గురై పూర్తిగా బలహీన పడిందని స్థానిక ప్రజల నుంచి ఆందోళన వ్యక్తం అవుతున్నాయి. గట్టు ను ఆనుకొని పూర్తిగా కబ్జాలు చేసి శాశ్వత భవనాలను నిర్మాణం చేయడంతో పాటు గొట్టుకి ఇరువైపులా వ్యవసాయం చేసి గట్టును పూర్తిగా బలహీన పరుస్తున్న రైతులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కలెక్టర్కు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తుల నుంచి ఆరోపణలు వచ్చాయి. గట్టుకు పూర్తిగా కబ్జా చేసి కంచెలు వేసుకుని చదును చేసుకుని వ్యవసాయం చేస్తున్నవారు కొంతమంది అయితే మీరు కొంతమంది గట్టు పైన కూడా శాశ్వత భవనాలు నిర్మాణాలు చేసి కబ్జా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు స్పందించి కరకట్టుగట్టు బలహీన పడకుండా కబ్జా అయిన వారిపై చర్యలు తీసుకుని గట్టును రక్షించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఇరిగేషన్న ఏఈ ప్ర వీణ్ కుమార్ వద్ద ప్రజాశక్తి ప్రస్తావించగా కరకట్లు కబ్జా విషయం తన దృష్టికి వచ్చిందని రెవెన్యూ అధికారులతో సంప్రదించి ఇరిగేషన్ రెవెన్యూ కలిసి దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని చెప్పడం విడ్డూరం. ఏది ఏమైనా ఇలా రోడ్డు పక్కనే ఉన్న భూములను కర్ర కొట్టు గట్టులను కబ్జా చేస్తున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదా అన్న ప్రశ్న ప్రజల్లో వినిపిస్తుంది. జిల్లా కలెక్టర్ ఎప్పటికైనా ఈ విషయంపై స్పందించి ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటే మరో కబ్జా చేయడానికి అక్రమ దారులు భయపడతారని ప్రజల నుంచి వాదన వినిపిస్తున్నాయి.

ఎంఈఎఫ్, ఎంఆర్ పిఎస్ భవిష్యత్ కార్యాచరణపై చర్చ

విశాలాంధ్ర-బెలగాం: మందకృష్ణ ఆదేశాలననుసరించి పార్వతీపురం ఎంఈఎఫ్ ను బలపరచడానికి నూతన కార్యవర్గ నిర్మాణం చేపట్టాలని ఎఐఎం ఈఎఫ్ నాయకులు జి. వరప్రసాద్, ఎ. రవికుమార్ల ఆధ్వర్యంలో విజయ నగరం, బొబ్బిలి ఎంఈఎఫ్ నాయకులు బుధవారం పార్వతీపురం విచ్చేశారు. స్థానిక ఎంఈఎఫ్ సభ్యులు పి.జయప్రసాద్ హెచ్ఎం ఇంటిలో ఎంఈఎఫ్ పార్వతీపురం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంద కృష్ణ ప్రతినిధిగా ఉమ్మడి విజయనగరం జిల్లా ఎంఆర్ పిఎస్ ఇంచార్జి బోస్ మాదిగ (శ్రీకాకుళం), స్థానిక ఎంఆర్ పిఎస్ అధ్యక్షులు జి. ప్రభాకర్ (పెద్దబొండపల్లి) హాజరయ్యారు. ఈ సమావేశానికి 15 మంది స్థానిక సభ్యులు హాజరయ్యారు. సభ్యులందరూ కలసి సమావేశంలో ఎంఈఎఫ్, ఎంఆర్ పిఎస్ భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించి ఏకగ్రీవంగా నూతన ఎంఈఎఫ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గ సభ్యులు ...

గౌరవాధ్యక్షులుగా పొట్నూరు జయప్రసాద్, అధ్యక్షులుగా కాగాన సాల్మన్, ఉపాధ్యక్షులుగా సవరపు అవినాష్, ప్రధాన కార్యదర్శిగా కాగాన విజయ్, ఉప కార్యదర్శిగా సవరపు అప్పలరాజు, కోశాధికారి జొన్నాడ సురేష్, ఉప కోశాధికారిగా భోగి రవి, గౌరవ సలహాదారుగా గుంట గంగరాజు, గౌరవ మహిళా ప్రతినిధిగా యందవ నిర్మలా కుమారి, గౌరవ యువజన ప్రతినిధిగా కాగాన వినయ్ లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులందరూ భవిష్యత్ జాతి ఐక్య కార్యక్రమాలను అందరి సహకారంతో నిర్వహిస్తూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని తీర్మానించారు. ..

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎం.డి ద్వారకా తిరుమలరావును కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యం జిల్లాలో మారుమూల పల్లెలకు సైతం బస్ సౌకర్యం మరింత మెరుగుపరిచేలా చూడాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండి ద్వారక తిరుమలరావును ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు. బుధవారం విజయవాడలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆర్టీసీ ఎండి ద్వారక తిరుమలరావుని కలిసి పలు అంశాలపై చర్చించారు. పార్వతీపురం నియోజకవర్గంలో రహదారులున్న ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఆర్టీసీకి సంబంధించిన పలు అంశాలపై ఎండితో ఎమ్మెల్యే చర్చించారు.

సీడాప్ చైర్మన్ జి.దీపక్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం : ఏపీ ఉపాధి కల్పనా మరియు వ్యవస్థాపక అభివృద్ధి సంస్థ చైర్మన్ దీపక్ రెడ్డిని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర బుధవారం కలిశారు. అమరావతి లోని సీడాప్ కార్యాలయంలో దీపక్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే, పార్వతీపురం నియోజకవర్గంలో తమ సంస్థ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పార్వతీపురంలో నిరుద్యోగులు, చిరు వ్యాపారులు చాలామంది ఉన్నారని వారికి సహకారం అందించాలని కోరారు దీనిపై సానుకూలంగా స్పందించిన సీడాఫ్ చైర్మన్ దీపక్ రెడ్డి అనుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మహిళా సర్పంచులకు మూడు రోజుల శిక్షణ

జీకే వీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర-జికే వీధి : గూడెం కొత్త వీధి మండలం సంబంధించిన 8 మంది మహిళా సర్పంచులకి నర్సీపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో జూలై మూడవ తేదీ నుండి 5వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, సర్పంచులంతా విధిగా హాజరుకావాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు కోరారు.

విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

విద్యార్థులకు వాలీ బాల్ కిట్ లు అందజేస్తున్న ఎస్ ఐ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-చింతపల్లి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని స్థానిక ఎస్ఐ వెంకటేశ్వరరావు అన్నారు. అల్లూరి జిల్లా ఎస్ పి అమిత్ బర్దర్, చింతపల్లి ఏఎస్పి నవ జ్యోతి మిశ్రా ఆదేశాలతో చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు సూచనలతో ఎస్ ఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన చింతపల్లి లోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ వసతి గృహ పాఠశాల(1) విద్యార్థులకు వాలీబాల్ కిట్లను బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు తోపాటు క్రీడలు పట్ల ఆసక్తి పెంచుకొని, క్రీడా నైపుణ్యతను కనబరచాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. తద్వారా శరీర దృఢత్వం, క్రీడల ద్వారా గుర్తింపుతో పాటు క్రీడల ద్వారా సంపాదించిన ధ్రువీకరణ పత్రాల వలన క్రీడా కోటాలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. ఈ మేరకు విద్యతో పాటు క్రీడా నైపుణ్యతను పెంచుకొని, చదువుతున్న పాఠశాలలకు, పాఠాలు బోధించిన గురువులకు, కన్న తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకు వచ్చేలా విద్యార్థులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాగిన రామరాజు పడాల్, పాఠశాల ఉపాధ్యాయులతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం- విద్యార్థుల అడ్మిషన్లకు శాపం

ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి ప్రాంతంలో విద్యార్థుల అడ్మిషన్లకు అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల అడ్మిషన్లకు శాపంగా మారిందని, పాఠశాలల చుట్టూ విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలకు పాఠశాలలకు చేర్పించాలేకపోతున్నారనిఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడో తరగతి నుండి ఏడవ తరగతి వరకు విద్యార్థులకు పాఠశాలల్లో జాయినింగ్ చేద్దామని తల్లితండ్రులు పాఠశాలల చుట్టూ తిరుగుతున్న ఆయా సంబంధిత పాఠశాలల్లో హెడ్మాస్టర్లు సీట్లు ఖాళీ లేవని చెప్పటంతో విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు నరకయాతన పడుతున్నారని, దీనికి అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కారణమనన్నారు. ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థులకు అనుకూలంగా పాఠశాలలో సీట్లు పెంచి విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వ వలసిపోయి, విద్యార్థులకు తల్లిదండ్రులకు కాలు అరిగేట ట్లు పాఠశాలల చుట్టూ తిప్ప దం భావ్యం కాదన్నారు. ఇది కేవలం అధికారులు నిర్లక్ష్యం తోనే ప్రతి సంవత్సరం విద్యా ర్థుల తల్లితండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.తల్లితండ్రులు తమ పనులు మానుకొని విద్యార్థుల జాయినింగ్ కోసం రోజుల తరబడి తిరుగుతున్న కనీసం ప్రభుత్వానికి అధికారులకు పట్టీ పట్టనట్లు వ్యవహరించడం చాలా దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రతి పాఠశాలలో మూడవ తరగతి నుండి 8వ తరగతి వరకు ప్రతి విద్యార్థిని, విద్యార్థికి అడ్మిషన్లు ఇప్పించాలని, లేనిపక్షంలో తల్లిదండ్రులతో ఆందోళన చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్ర మంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ వైద్యుడి ప్రతిభ...ఆల్ ఇండియాలో 11వ ర్యాంక్...

డాక్టర్ వినోద్ కుమార్ ను అభినందించిన మున్సిపల్ కౌన్సిలర్

విశాలాంధ్ర-పాలకొండ: ఉన్నత స్థాయి వైద్య విద్యలో పాలకొండకు చెందిన డాక్టర్ వినోద్ కుమార్ ప్రతిభ చూపారు. ఎయిమ్స్ సూపర్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్షలో జాతీయస్థాయిలో 11వ ర్యాంకు సాధించారు. పాలకొండ పట్టణంలోని 13వ వార్డు పరిధిలోని లోగిడివీధి కి చెందిన డాక్టర్ దండా వినోద్కుమార్ ఎమ్మెస్ జనరల్ సర్జన్ పూర్తి చేసి శ్రీకాకుళం జిల్లా రాగోలు జేమ్స్ వైద్యశాలలో వైద్య నిపుణులు గా సేవలుఅందిస్తున్నారు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యునిగా గుర్తింపు తెచ్చుకోవాలి అన్న ఆరాటం ఈ వైద్యునిలో మొదటి నుంచి ఉంది తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ప్రోత్సాహంతో ఆయన ఓవైపు వైద్యుడిగా విశ్రాంతి లేకుండా సేవలు అందిస్తూ మరోవైపు తన లక్ష్యాన్ని ఏమాత్రం మరిచిపోలేదు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యారు అంతర్జాలంలో సూపర్ స్పెషాలిటీ కోర్సు కు సంబంధించి పుస్తకాలను ఎప్పటికప్పుడు తెప్పించుకొని రిఫర్ చేశారు ఆయన కష్టం ఊరికే పోలేదు సూపర్ స్పెషాలిటీ విభాగంలో సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ స్పెషలైజేషన్లో జాతీయస్థాయి 11వ ర్యాంకు సాధించి పాలకొండకు పేరు తీసుకువచ్చారు సామాన్య కుటుంబానికి చెందిన వినోద్ కుమార్ పదవ తరగతి వరకు పాలకొండలో వివేకానంద పాఠశాలలో చదివేరు ఇంటర్మీడియట్ వైజాగ్లో,ఎంబిబిఎస్ శ్రీకాకు ళం రిమ్స్లో ఎమ్మెస్ తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశా లలో పూర్తి చేశారు,ఈయన తల్లిదండ్రులు దండా పద్మకుమారి గృహిని,తండ్రి గణపతిరావు పాలకొండలో ఆర్ఎంపి వైద్యునిగా స్థిరపడ్డారు వచ్చిన ఆదాయంతో తన కుమారుడిని వైద్యునిగా చూడాలని ఆకాంక్ష తో కష్టపడి చదివించారు కష్టపడి ప్రణాళికతో చదివి తన లక్ష్యాన్ని చేరుకున్నాడు. అభినందించిన 13వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ భాసూరు కాంతారావు,మరియు ప్రముఖ విద్యావేత్త కొండపల్లి రాంబాబు,శ్రీ కోటదుర్గమ్మ తల్లి పూర్వపు ట్రస్ట్ సభ్యులు తుంబలి వాసుదేవరావు, జాతీయస్థాయిలో ప్రతిభ చూపిన వైద్యుడు వినోద్ కుమార్ ను అభినందించి ఘనంగా సత్కరించారు, సామాన్య కుటుంబం నుంచి అత్యున్నత సూపర్ స్పెషాలిటీ వైద్యునిగా సేవలందించడం పాలకొండకు గర్వకారణమని మన 13వ వార్డుకే వన్నె తీసుకువచ్చారని కౌన్సిలర్ కాంతారావు కొనియాడారు తండ్రి మాదిరిగా పేద రోగులకు అండగా నిలవాలని సూచించారు మరెన్నో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కౌన్సిలర్ తో పాటు 13వ వార్డు ప్రజలు ఆకాంక్షించారు.

అర్హత ఉన్నా... తల్లికి వందనం సున్నా!

ఇదీ ఎద్దుమామిడి పాఠశాలలో 20 మంది విద్యార్థులు పరిస్థితి

విశాలాంధ్ర-కొయ్యూరు : కూటమి ఇప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయతలపెట్టిన 'తల్లికి వందనం' పథకం కొందరి కి అందని ద్రాక్ష లా తయారయిందని పలువురు ఆదివాసీ పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ కోవకు చెందిన వారే కొయ్యూరు మండలం అంతాడ పంచాయితీ శివారు 'ఎద్దుమామిడి' జీపిఎస్ పాఠశాల విద్యార్థుల పరిస్థితి. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించినట్టుగానే 'తల్లికివందనం పథకం కోసం అంతాడ పంచాయితీలో ఉన్న ఎద్దుమామిడి జీపిఎస్ పాఠశాలలో చదివే 20మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం నకు ప్రతిపాదించినట్టు పాఠశాల ఉపాధ్యాయులు దుచ్చరి మల్లేష్ తెలిపారు.ఈ పాఠశాల విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తింపజేయాలంటూ సంబధిత విద్యా శాఖ అధికార్లును కోరగా ప్రతిపాధిస్తామని చెప్పారని ఆ గ్రామ పిల్లలు తల్లిదండ్రులు తెలిపారు. ఇంతవరకు ఆ పథకం యొక్క డబ్బులుతమ పిల్లలు అకౌంట్ లో పడక పోవటంతో ఆయా అధికార్లకు తెలపగా మీ పిల్లల డైస్ కోడ్ ఒపెన్ కాలేదని అధికార్లు చెబుతున్నట్టు పిల్లల తల్లిదండ్రులు సంఘం ప్రసిడెంట్ కూడా సింహాద్రి తెలిపారు ఇదే విషయమై పాడేరు లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని తెలిపారు అయితే. రేపటితో తల్లికి వందనం పథకం నకు కాల వ్యవధి పూర్తి కావస్తున్నం దున అర్హత ఉండి తమ పిల్లలకు తల్లికి వందనం పథకం అందకపోవటం పట్ల ఆయా పిల్లల తల్లిదండ్రులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పాఠశాల హెచ్ ఎం దుచ్చరి మల్లేష్ కు తెలపగా గత మూడేళ్ళ నుంచి ఆ పాఠశాలలో విధ్యార్థులకు డైస్కోడ్ నంబర్ లేకపోవటమే కారణంగా చెబు తున్నారు. దీంతో పిల్లల డైస్ కోడ్ నమోదు చేయకపోవటం, దీనిపై మండల అధికార్లు పట్టించుకోక పోవటం వల్ల అర్హత ఉండి తామంతా ప్రభుత్వ పథకం పొందలేకపోతున్నామని తక్షణమే స్పందంచి గడువు ముగుస్తున్న నేపథ్యంలో తమ పిల్లలకు తల్లికి వందనం వర్తింపజేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఆదివాసీ పిల్లలకు తల్లికి వందనం పథకం అందకపోతే సంభధిత అధికార్లదే భాధ్యత అవుతుందని పిల్లల తల్లిదండ్రులు అన్నారు.

అర్తాం గ్రామం లో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-కొమరాడ: అర్తాం గ్రామం లో పొలం పిల్లోస్తుంది కార్యక్రమం అర్తాం గ్రామం లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కురు పాం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ డి ఏ నిర్మల జ్యోతి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆమె రైతులతో మాట్లాడుతూ లో రైతులు అందరు మీ రైతు సేవా కేంద్రాలలో రైతు విశిష్ట గుర్తింపు నెంబర్ ఖచ్చితంగా చేయించుకోవాలని, దీనిద్వారా రైతులకు వర్తించే అన్ని రాయితీలు పొందాలని చెప్పారు మరియు రైతుల వద్ద ఖాళీ గా భూమి లో నిమ్మగడ్డి సాగు చేసి అధిక ఆదాయం పొందాలని.. ఈ నిమ్మ గడ్డి సాగు చేసే రైతులకు క్లస్టర్ విధానం లో సోలార్ పంపు సెట్స్ ఇచ్చే అవకాశం ఉందని, మరియు అవసరం మేర నూనె తీసే యంత్రాన్ని రాయితీ పై ఇవ్వటానికి జిల్లా కలెక్టర్ సిద్ధం గా వున్నారని చెప్పటం జరిగింది, మరియు ఈ సంవత్సరం వెలుగు సంఘాలు ద్వారా జీడీ మామిడి కొనుగోలు చేస్తామని చెప్పారు, ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ అధికారి ప్రసాదరావు మరియు సహాయకులు ఎల్.భావన, రైతు లు, శ్రీనివాస్, శంకరరావు, త్రినాథ, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ లబ్ధిదారులకు నిధుల విడుదల

విశాలాంధ్ర-అనంతగిరి: మండలంలోని 123 మంది పి వి టి జి హౌసింగ్ లబ్ధిదారులకు 90 లక్షలు విడుదల అయిందని హౌసింగ్ పిడి బాబు నాయక్ తెలియజేశారు మండలంలో 503 మంది లబ్ధిదారులకు గాను 123 మందికి నిధులు విడుదలయ్యాయని మిగిలిన లబ్ధిదారులకు కూడా త్వరలో నిధులు విడుదలవుతాయని ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే హౌసింగ్ ఏఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇంటి నిర్మాణంలో వేగవంతం చేసి వాడుకలోకి తీసుకురావాలని అందుకోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు.

పారదర్శకతను, అవినీతిని నిరోధించడానికి సమాచార చట్టం దోహదం

విశాలాంధ్ర-ముంచింగ్‌పుట్టు: మండల పరిధిలోగల బంగారుమెట్ట పంచాయతీ కేంద్రంలో గల రైతు సేవ కేంద్రంలో పంచాయతీ పరిధిలో గల రైతులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని, ముంచంగిపుట్టు మండల వ్యవసాయ అధికారి జి.మురళి కృష్ణ తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం (2005 రైట్ టు ఇంఫార్మేసాన్ చట్టం అనేది భారత ప్రభుత్వంచే రూపొందించబడిన ఒక చట్టం, దీని ద్వారా ప్రజలు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కలిగి ఉంటారు. ఈ చట్టం పౌరులకు ప్రభుత్వ కార్యకలాపాల గురించి తెలుసుకోవడానికి మరియు పారదర్శకతను పెంపొందించడానికి సహాయపడుతుంది.

సమాచార హక్కు చట్టం 2005 ముఖ్య అంశాలు సమాచారాన్ని పొందే హక్కు ఈ చట్టం ప్రకారం, పౌరులు ప్రభుత్వానికి సంబంధించిన ఏదైనా సమాచారాన్ని కోరే హక్కు కలిగి ఉంటారు. పారదర్శకత ఈ చట్టం ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను పెంచడానికి మరియు అవినీతిని నిరోధించడానికి సహాయపడుతుంది జవాబుదారీతనం ప్రజల అభ్యర్థనలకు ప్రభుత్వ అధికారులు సకాలంలో ప్రతిస్పందించాల్సిన అవసరం ఉంది సమాచార అధికారి ప్రతి ప్రభుత్వ శాఖలో సమాచార అధికారి ఉంటారు, అతను న ్ వ ా చ ా ం ా న ి ్న అందించడానికి బాధ్యత వహిస్తాడు. అప్పీల్ చేసుకునే హక్కుందనారు. సమాచారాన్ని పొందడంలో విఫలమైతే, పౌరులు అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందనారు. సమాచార హక్కు చట్టం,యొక్క ముఖ్య ఉద్దేశాలు ప్రజాస్వామ్యంలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడం ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం మరియు పారదర్శకతను పెంపొందించడం, అవినీతిని తగ్గించడం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడం.తెలుగులో ఆర్.టీ.ఐ.దరఖాస్తు ఎలా సమర్పించాలనది వివరించారు. మీరు ఏ ప్రభుత్వ శాఖకు చెందిన సమాచారం కావాలో గుర్తించండి. మీ దరఖాస్తును సాదా కాగితంపై రాయండి లేదా ఆన్‌లైన్‌లో సమర్పించలానారు మీరు దరఖాస్తు రుసుము చెల్లించవలసి ఉంటుంది.ఈ వివరాలు ప్రతి రైతుకి పూర్తి స్థాయి అర్ధం అయ్యే విధంగా అందరికీ అవగాహన కల్పించటం జరిగిందనారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వి రత్నఎంపీటీసీ చెందా.కొండమ్మ ఉద్యాన సహాయకులు కే మాధవ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్ర మంలో భాగంగా బుధవారం పార్వతీపురం బెలగాంలోని సాఫ్ట్ ప్రో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో వివిధ రకాల అగ్ని ప్రమాదాలు, వాటి కారణాలు, నివారణ చర్యలపై పార్వతీపురం అగ్నిమాపక కేంద్ర అధికారి జి. ప్రభాకరరావు తన సిబ్బందితో కలసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వంట గ్యాస్ ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన జాగ్రత్తలు, నివాసాలు, కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో జరిగే అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం అగ్నిమాపక కేంద్ర దళపతి అధికారి రమేష్, సిబ్బంది, మేనేజర్ జి. రాజేష్, ట్రైనింగ్ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న ఎటిడబ్ల్యూఓ సురేష్ కుమార్ ను సన్మానించిన ట్రైబల్ రైట్స్ ఫోరం (టిఆర్ఎఫ్) నాయకులు

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం ఎటిడ బ్ల్యూఓ గా పనిచేస్తూ ఇటీవల కాలంలో బదిలీపై వెళ్తున్న సురేష్ కుమార్ ని ట్రైబల్ రైట్స్ ఫోరం నాయకులు సన్మానించారు. ఈ ప్రాంతంలో పనిచేసిన కాలంలో గిరిజనుల విద్యాభివృద్ధి కోసం ఇప్పటివరకు ఎంతగానో కృషి చేసిన సురేష్ కుమార్ ని అభినందిస్తూ జీవితంలో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రోబ్బా లోవరాజు, జిల్లా అధ్యక్షులు ఇంటికుప్పల రామకృష్ణారావు, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ధోను సురేష్ పాల్గొన్నారు.

వైకాపా విస్తృత స్థాయి సమావేశానికి రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు: వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయం తాడేపల్లి లో జరిగిన వైకాపా విస్తృత స్థాయి సమావేశానికి మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర హాజరు అయినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన ఈ సమావేశం లో ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలలోకి తీసుకువెళ్ళాలని పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారన్నారు.బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ అని చెబుతూ ఎన్నికల ముందు మ్యానిఫెస్టో లో కూటమి పార్టీలు హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చాక అమలుచేయని విధానాన్ని ఎండగడుతూ బాబుచేసిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్నారు. చంద్రబాబు మ్యానిఫెస్టో ను గుర్తుకుతెస్తూ రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పేరుతో ఐదు వారాల పాటు ప్రజలలోకి తీసుకువెళ్ళా లని పార్టీ అధినాయకత్వం సూచించిందన్నారు.ఎన్నికల హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రతీ ఇంటికి తెలియజేయాలని పిలుపినిచ్చారని తెలిపారు.

నేడు లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రతిష్టాపన

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రతిష్టాపన కార్యక్ర మాన్ని గురువారం నిర్వహించనున్నారు. నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ప్రభుత్వ శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లయన్ డాక్టర్ చింతల చలపతిరావు, నూతన కార్య దర్శిగా లయన్ బలగ వెంకట స్వామినాయుడు, కోశాధికారిగా లయన్ తూముల శ్రీనివాసరావులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర హాజరుకానున్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

విశాలాంధ్ర

అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం

పేజి : 3

గురువారం 26, జూన్ 2025

మాదకద్రవ్యాల రహిత మన్యం జిల్లా : రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-బలిజిపేట: జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బలిజిపేట ప్రాజెక్టు సిడిపిఓ - కే రాజ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లా బాలల సంరక్షణ విభాగం - మిషన్ వాత్సల్య సిబ్బంది కలిసి - ఈరోజు అనగా జూన్ 25, బలిజ పేట గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, గవర్నమెంట్ హై స్కూల్ మరియు కస్తూరి బాయ్ స్కూల్ & కాలేజీ(కేజీబీవీ) లో సిడిపిఓ కే రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం & అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025 జూన్ 1 నుండి 26 జూన్ వరకు నాషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ఎంబిఎ) కింద అవగాహన కార్యకలాపాల అమలు చేస్తున్నామని అలాగే జిల్లాలో ఉన్నటువంటి బలిజిపేట మండలం మరియు సీతానగరం మండలాల్లో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ఈరోజు రేపు జరుపుకుంటున్నమని అదే విధంగా వంతరం కేజీబీవీ స్కూల్స్ మరియు బలిజిపేట గవర్నమెంట్ కాలేజీల్లో ఉన్నటువంటి బాలబాలికలకు విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వలన నష్టాలు మరియు యుక్త వయసులో జీవితం నాశనం చేసుకోవద్దని, విద్యార్థులతో మాదకద్రవ్య రహిత బలిజిపేట మండలం, పార్వతిపురం మన్యం జిల్లాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఉంటామని ప్రతిజ్ఞ చే ం ు ు ం చా ం ు. కార్యక్రమంలో జిల్లా లీగల్ ప్రొఫెషన్ ఆఫీసర్ పి శ్రీధర్ మాట్లాడుతూ యువత ఏ దేశానికైనా శక్తి మరియు యువత శక్తి ముఖ్యమని సమాజం మరియు దేశం అభివృద్ధిలో యువత ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అందువల్ల గరిష్ట సంఖ్యలో యువత మాదగ్రద్రవ్య రహిత జిల్లాగా మరియు దేశముగా ఉండాలని విద్యార్థులకు అవగాహన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు బి. పద్మావతి, ఎన్. సులేఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం- రావాడ హరికృష్ణ మహిళా సంరక్షణ అధికార లు సంధ్య రాణి,రేవతి, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లెక్చరర్లు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యంత్రాలతో కలుపు నివారణ ఉత్తమం

విశాలాంధ్ర-పాచిపెంట: కలుపు మందులు వాడే కంటే కూలీలతో గాని యంత్రాల సహాయంతో గాని కలుపు నివారణ చేసుకోవడం ఉత్తమమని వ్యవసాయ అధికారి కె తిరుపతిరావు అన్నారు .రాయి గుడ్డేవలస గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతు లక్ష్మణరావు పొలంలో పవర్ విడర్ ఉపయోగాలను బుధవారం రైతులకు వివరిస్తూ ప్రతి రైతు తప్పనిసరిగా పవర్ విడర్ కొనుగోలు చేసుకోవాలని పత్తి మొక్కజొన్న వంటి పంటల మధ్య కలుపు నివారణకు ఎంతగానో సహకరిస్తుందని అన్నారు. అలాగే బహుళార్థ సాధక ప్రయోజనాలు కలిగి ఉందని దుక్కి దున్నటం కూడా చేయవచ్చని కలుపు రసాయనాలు అధికంగా వాడడం వలన భూమి ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. కలుపు రసాయనాలు దగ్గరలో ఉన్న నీటి కుంటలను కలుషితం చేస్తాయని యంత్ర సహాయంతో దుక్కి దున్నటం వలన కలుపు నశించడమే కాకుండా మరలా ఎరువుగా మారుతుందని అలాగే భూమిలో సేంద్రీయ పదార్థం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వరుసల మధ్య దున్నటం వలన వేర్ల వ్యవస్థ దగ్గర గాలి నీరు ధారాళంగా సోకి పంట బాగా ఆరోగ్యంగా పెరుగుతుందని తెలిపారు. అలాగే ఏకపంట కాకుండా బహుళ పంటలు వేసుకోవాలని ప్రధాన పంటకు సరిపడా ఖర్చులను అంతర పంటల ఆదాయం ద్వారా అధిగమించాలని సూచించారు అనంతరం డిఏజుగా సమావేశంలో పాల్గొని ఎంపీడీవో జగన్నాథ పాత్రో చేతుల మీదుగా కంది విత్తనాలను రైతులకు అందజేశారు రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి మళ్లించి కొంత విస్తీర్ణంలో అయినా ప్రకృతి సాగు చేపట్టాలని రైతులకు ఎంపీడీవో గారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి గణేష్ ప్రకృతి సేద్య ప్రతినిధులు సూర్యారావు సుకరమ్మ గ్రామ పెద్దలు కంతం దొర మరియు రైతులు పాల్గొన్నారు.

ఎస్ బి ఐ బ్యాంకు ఉద్యోగులు రక్తదానం

విశాలాంధ్ర-పాలకొండ: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడి 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యోగులు బుధవారం రక్తదానం చేశారు ఈ శిబిరాన్ని డి.ఎస్.పి ఎం రాంబాబు ప్రారంభించారు ఉదయ్ కుమార్ సింగ్ అసోసియేషన్ నాయకులు కిషోర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు బ్యాంకు ఉద్యోగులు రక్తదానం చేయడం అభినందనీయమని డిఎస్పి వారి సేవలను కొనియాడారు ఎస్బిఐ ఉద్యోగులు ఇచ్చినటువంటి రక్తాన్ని రెడ్ క్రాస్ కి అందజేశారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఉద్యోగులు పెంకి చైతన్యకుమార్ ఎస్బిఐ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలతో గిరిజన గ్రామాలు అభివృద్ధి...

విశాలాంధ్ర-వీరఘట్టం: వీరఘట్టం మండలం లోని కుంబిడి ఇచ్ఛాపురం గ్రామంలో ధాత్రి అబా జంజాతి గ్రామ ఉత్కర్ష అభియాన్(DA-JUGA) కార్యక్రమంను బుధవారంనిర్వహించారు. జరిగిందని ఎంపీడీవో బి వెంకటరమణ పేర్కొన్నారు గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పన ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన,ఉన్నా,తో పాటు కుల ధ్రువీకరణ పత్రములు రాజీవ్ ధ్రువ పత్రములు,ఆయుష్మాన్ భారత్ కార్డులు జారీ చేయడమైనది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిడ్డిక గౌరు నాయుడు,హౌసింగ్ ఏఈ వినోద్ కుమార్,ఏపీఎం కే రాము,పంచాయతీ కార్యదర్శి ఎం వసంత కుమార్,సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ కాలనీల స్థలాల ఎంపిక

విశాలాంధ్ర-వి. ఆర్.పురం : చింతూరు డివిజన్ లోని గిరిజనేతరుల కోసం ఆర్ అండ్ ఆర్ కాలనీల స్థలాల ఎంపిక కొరకు ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు తాడువాయి గ్రామంలో ఇంతకు ముందే భూ సేకరణ చేసి అర్%ం ఆర్ కాలనీల నిర్మాణం కోసం సిద్ధంగా ఉన్న భూములను చూపించడానికి మండలంలోని రామవరం, రామవరం పాడు, చొప్పలి, అడవి వెంకన్న గూడెం, సోములగూడెం, శబరి రాయి గూడెం, ప్రతిపాక, ధర్మ తాళ్ళ గూడెం గ్రామస్తులకు రెండు బస్సులు డి.26.06.2025 న ఏర్పాటు చేయటం జరిగినదనీ. రామవరం, రామవరం పాడు, చొప్పలి, అడవి వెంకన్న గూడెం, సోములగూడెం, శబరి రాయి గూడెం, ప్రతిపాక, ధర్మ తాళ్ళ గూడెం గ్రామాల గిరిజనే తరులందరూ తాడువాయి(గ్రామాన్ని సందర్శించి వీలు అయినంత త్వరగా వారి యొక్క అభిప్రాయం వ్యక్తం చేయాలని తదుపరి ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుంది అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పైన తెలిపిన గ్రామాల యొక్క గిరిజనేతరులందరూ ఉపయోగించుకోవాలి అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సదరు రెవెన్యూ సిబ్బంది పాల్గొనటం జరుగుతుంది అని తెలిపారు. త్వరలోనే కూనవరం , టేకులబోరు గ్రామాల్లో ఉన్న నాన్ ట్రైబ్స్ కొరకు త్వరలో తాడ్వాయి కి బస్సులు ఏర్పాటు చేయటం జరుగుతుంది అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు ఓ ప్రకటనలో తెలిపారు.

ఘనంగా గంగాలమ్మ అమ్మవారి పండగలు

విశాలాంధ్ర-వై.రామవరం: మండల కేంద్రమైన వై.రామవరంలో గ్రామదేవత గంగాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను గత మూడు రోజుల పాటు ఘనంగా జరిపారు.బుధవారం అమ్మవారి ఘటములను పైడిపుట్ల లో ఉన్న గుబ్బలమ్మ అమ్మవారి ఆలయం వద్దకు ఊరేగింపు గా తీసుకువెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. పంటలు పండి గ్రామాలు సస్యశ్యామలం కావాలని ఈ పండుగలు ఏటా జరుపుకుంటామని గిరిజనులు తెలిపారు.పండగల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పెదపెంకి విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-బెలగాం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల రాజకీయ స్వార్థంతో ప్రమాదం బారిన పడి గాయపడిన బలిజిపేట మండలం పెదపెంకి పాఠశాల విద్యార్థులకు పార్వతీపురం నియోజకవర్గం టిడిపి నేతలు బుధవారం ఉదయం పరామర్శించారు. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదేశాలతో జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను కలిసి పండ్లు అందజేసి కొంత నగదు అందించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి రాజకీయ అవసరాల కోసం వాడుకున్న వైసీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులు నీతి నిజాయితీలకు మారుపేరు

విశాలాంధ్ర-పాలకొండ: ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు నీతి నిజాయితీలకు మారుపేరని పాలకొండ ఆర్టీసి డిపో పి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు పాలకొండ డిపోకు చెందిన బస్సులో ఓ ప్రయాణికుడు విశాఖపట్నం నుంచి పాలకొండ వస్తుండగా బస్సులో నగదు తో పాటు ఆధార్ ఏటీఎం కార్డులతో పాటు ఇతర విలువైన పత్రాలు పోగొట్టుకున్నాడు ఇది గుర్తించిన బస్సు డ్రైవర్ కె జి రావు ఆర్టీసీ అధికారులకు అందజేశారు ఈ పర్సును ఎంప్లాయిస్ యూనియన్ నాయకులుభూసాల కృష్ణమూర్తి డ్రైవర్ కేజీ రావు సమక్షంలో డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు పోగొట్టుకున్న ప్రయాణికుడు ఏ రమేష్ కు పర్సు అందజేశారు డ్రైవర్ను అభినందించారు ఈ కార్యక్రమంలో డిపో అధికారులు ఎల్ రామ్ ఐ ఉమామహేశ్వరరావు ఎస్ఎంయు నాయకుడు వావిలపల్లి రాజేష్ తదితరులు ఉన్నారు.

మావోయిస్టులు వద్దు..గిరిజనుల అభివృద్దే ముద్దు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సెంటర్ వద్ద చుట్టుపక్కల గ్రామాల ప్రజలు స్తూపం నిర్మించి అక్కడ అక్కడ మావోయిస్టుల వద్దు - గిరిజనుల అభివృద్ధి మాకు ముద్దు అని, మావోయిస్టుల వద్దు - అమాయక గిరిజనులను చంపవద్దు అని, కావాలి కావాలి- మన్యంలో శాంతి కావాలి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో మావోయిస్టుల అనేకమంది ప్రాణాలను తీశారని, ప్రాణాలు విడిచిన అమాయక గిరిజనుల జ్ఞాపకార్థం ఈ స్తూపం నిర్మించుకున్నామని, మావోయిస్టుల వల్ల గిరిజన ప్రాంత అభివృద్ధి కుంటుపడిందని, ఇప్పటికైనా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి, గిరిజన ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ములవాడ, బంధవీధి, గొర్లివీధి, దుప్పులవాడ, రష్యగూడ, కొత్త పాకలు, చట్టం శిల్ప గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

బలిజిపేటలో మధ్యాహ్న భోజన పథకం అమలు

విశాలాంధ్ర-బలిజిపేట: బలిజిపేట మండలం పెదపెంకి 1 పాఠశాల లో బుధవారం మధ్యాహ్న భోజన పథకం అమలు జరిగింది. ఈరోజు హాజరైన 15 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేశారు. పాఠశాల అసిస్టెంట్ టీచర్ తమ్మి నాయుడు ఎండీఎం వివరాలను ఆన్ లైన్ లో అప్లోడ్ చేశారు... పెదపెంకి 1 పాఠశాల విద్యార్థులను ఆ విషయాన్ని వారి మాటల్లో స్వయంగా తెలియజేసినటువంటి వీడియో క్లిప్పింగ్లను కూడా చూడగలరు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించలేదని ఈ విధమైనటువంటి తప్పుడు కథనాలు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం...

మా ఉద్యోగ పరిస్థితి పై స్పష్టత ఇవ్వండి ..

విశాలాంధ్ర-జియ్యమ్మ వలస : రేసనలైజేషన్ మాతో చాలామంది పరిస్థితి ఏమిటి మాకే అర్థం కావడంలేదని మా పరిస్థితి స్పష్టత ఇవ్వాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బుధవారం ఎంపీడీవో కర్రి ధర్మారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు 2019 నుండి గ్రామస్థాయిలో పలు శాఖల ఇంజనీరింగ్ పనులు చేస్తూ వచ్చామన్నారు అంతే కాకుండా పలు సర్వేలు బీఎల్వోలు విధులు కూడా చేసామని అన్నారు కానీ నేటికీ మాకు ప్రభుత్వం ప్రమోషన్లు ఇవ్వడం లేదని వాపోయారు అంతేకాకుండా ఇటీవల ప్రభుత్వం చేపట్టిన రేసనలైజేషన్ మాకు మరింత పని ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు ఇటీవల భాగంగానే ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పోస్టింగ్ ఎక్కడ ఇవ్వనున్నారు మిగులుగా గుర్తించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పోస్టింగ్ ఎక్కడ ఇవ్వనున్నారన్న స్పష్టత ఇవ్వాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బదిలీలు జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దీనిపై ఎంపీడీవో కర్రి ధర్మారావు బదులిస్తూ దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎంపీ తనూజా రాణి నీ మర్యాద పూర్వకంగా కలిసినా వైసిపి మండల అధ్యక్షులు

విశాలాంధ్ర-ఎటపాక: వైసిపి ఎటపాక మండల అధ్యక్షులు తాళ్లూరి వాసు బుధవారం అరకు ఎంపీ తనూజా రాణి నీ మర్యాద పూర్వకంగా కలిసి భద్రాద్రి రాముని ప్రసాదాన్ని, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. వైసిపి మండల అధ్యక్షులు ఎంపీ ని అభినందించారు. అనంతరం పోలవరం ముంపు సమస్యలు, రోడ్లు , మండలం లోని పలు సమస్యలు ఎంపీ దృష్టి కి తీసుకెళ్లారు.

మనో నిబ్బరాన్ని కోల్పోకండి ...

సకాలంలో మందులు వేసుకోండి

ఆంధ్ర మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణరావు

విశాలాంధ్ర-చింతపల్లి: మనో నిబ్బరాన్ని కోల్పోకుండా త్వరగా కోలుకునేందుకు వైద్యం పొందుతూ సకాలంలో మందులు వేసుకోవాలని ఆంధ్ర మెడికల్ కళాశాల అసోసియేటెడ్ ప్రొఫెసర్ డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు అన్నారు. చింతపల్లి మండలంలోని రొ రింతాడ సమీపంలో ఐటీఎల చోటు చేసుకున్న ద్విచక్ర వాహనాల ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రి ఎమయుల వార్డ్ (ఆర్థో వార్డు), ప్లాస్టిక్ సర్జరీ వార్డులో చికిత్స పొందుతున్న ఎర్రబొమ్మలు పంచాయతీ ఎర్ర బొమ్మలు గ్రామానికి చెందిన తెదెపా మండల మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వేదే సత్యనారాయణ కుటుంబ సభ్యులను, మరియు పెదియాగ్రేడ్ సర్జరీ వార్డులో చికిత్స పొందుతున్న కొమ్మంగి గ్రామానికి చెందిన చల్లంగి సురేష్ బాబు కుమార్తెను, దెన్నవరం గ్రామస్తుల కాకరి తోమ కుమారుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా గాయపడి చికిత్స పొందుతున్న వారిని మనో నిబ్బరం కోల్పోకుండా వైద్యం పొందుతూ సకాలంలో మందులు వేసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు చోటు చేసుకోకుండా దురదృష్టకరమన్నారు. ఊహించని రీతిలో సంభవించే ప్రమాదాల పట్ల వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించడంతో పాటు, అదే క్రమంలో సర్జరీ వార్డులో చికిత్స పొందుతున్న చల్లంగి సురేష్ బాబు కుమార్తె, దెన్నవరం గ్రామానికి చెందిన కాకరి తోమ కుమారుడిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆసుపత్రి వైద్య సిబ్బంది, వైద్యం పొందుతున్న వారి కుటుంబ సభ్యులు, కొమ్మంగి గ్రామస్తులు కుడుముల సాయి పాల్గొన్నారు.

ట్రిబుల్ఐటీ లో సత్తా చాటిన అడ్డతీగల గురుకుల పాఠశాల విద్యార్థి

విశాలాంధ్ర-అడ్డతీగల: ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలుర అడ్డతీగ నుండి 2024- 2025 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలకు 74 మంది విద్యార్థులు హాజరుకాగా ఈ ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించి. యాళ్ల. ప్రవీణ్ కుమార్ రెడ్డి 576 మార్కులు తో. పాఠశాల ప్రథమ స్థానంలో ఉండటమే కాకుండా టీడీపీ డివిజన్ రంపచోడవరం మొదటి స్థానంలో సాధించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 20,000/- రూ నగదు బహుమతి పొందటమే కాకుండ ట్రిబుల్ ఐటి నూజివీడులో సీటు సంపాదించి పాఠశాలకు గౌరవప్రద మైన స్థానంలో నిలిపినందుకు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం అందరు విద్యార్థి యాళ్ల. ప్రవీణ్కుమ కి ప్రత్యేకమైన శు భాకాంక్షలు తెలిపినారు.

అదేవిధంగా మరొక విద్యార్థి బిత్తిరి రామ్ చరణ్ 566 మార్కులతో ఉత్తీర్ణత సాధించి పార్లతీపురం నందు సీటు సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది అందరు విద్యార్థి బిత్తిరి-రామ్ చరణ్ ను ప్రత్యేకమైన శు భాకాంక్షలు తెలిపారు. పై విద్యార్థులనుపాఠశాల విద్యాక మీటి చైర్మన్, వైస్ చైర్మన్ మరియు సభ్యులు అభినందనలు తెలిపారు.

మలేరియా నిర్మూలన కొరకు డ్రోన్ ల వినియోగం

విశాలాంధ్ర-రంపచోడవరం : ఏజెన్సీలో మలేరియా నిర్మూలన కొరకు మలేరియా స్ప్రేయింగ్ ను డ్రోన్ల ద్వారా నిర్వహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం గ్రామంలోని సాయి నగర్ లో మలేరియా స్ప్రేయింగ్ పైలెట్ ప్రాజెక్టుగా డ్రోన్లు నిర్వహించే విధంగా మలేరియా స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని ప్రాజెక్ట్ అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో మలేరియా నిర్మూలించే విధంగా డ్రోన్ ల ద్వారా మురుగునీటి కుంటలలో స్ప్రేయింగ్ చేయించడం జరుగుతుందని ఆయన అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా రంపచోడవరం మండలంలోని రంపచోడవరం , చెరువూరు గ్రామాలలో డ్రోన్లు ద్వారా మలేరియా స్ప్రేయింగ్ చేయించడం జరుగుతుందని ఆయన అన్నారు. మలేరియా స్ప్రేయింగ్ డ్రోన్ ఖరీదు 10 లక్షల రూపాయలని ఆయన అన్నారు. ఈ డ్రోన్ స్ప్రేయింగ్ 400 మీటర్ల పైకి వెళతుందని అదేవిధంగా ఒక్కసారి బ్యాటరీ ఫుల్ చార్జింగ్ ఉన్న ఎడల సుమారు రెండు కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణిస్తుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలో మలేరియా నిర్మూలన కొరకు ప్రతి మండలానికి సంబంధించిన గ్రామాలలో ఎక్కడికక్కడ మలేరియా స్ప్రేయింగ్ చేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారిని జ్ఞాన శ్రీ, అడిషనల్ డిఎం %హెచ్ఓ జి. శిరీష, డి ఎల్ డి ఓ కె. కోటేశ్వరరావు ఎంపీడీవో పి.ఇయంతి, సర్పంచ్ మంగ బొజ్జయ్య, ఏఎంఓ శ్రీనివాసరావు, మలేరియా కోఆర్డినేటర్ చంటిబాబు, పంచాయతీ కార్యదర్శులు, రమేష్, సుధా ప్రకాష్, సబ్ యూనిట్ అధికారులు, ఎంపీహెచ్ఏలు పెద్ద తదితరులు పాల్గొన్నారు.

పాడేరు ఎన్నికల పరిశీల కుడిగా నాగేశ్వరరావు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: తెలుగుదేశం పార్టీ సంస్థ గత ఎన్నికల్లో భాగంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మండల ఎన్నికల పరిశీలకుడిగా కుడిగా పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావును అధిష్టానం నియమించింది. అధిష్టానం తనకు గుర్తించి ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసి పార్టీ పురోగ అభివృద్ధికి పాటుపడతానని ఆయన తెలిపారు.

జన్మన్ గృహాలకు బకాయి బిల్లులు విడుదల

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండలంలోని జన్మాన్ గృహనిర్మాణ లబ్దిదారులకు చెల్లించాల్సిన బకాయి బిల్లులు విడుదల అయ్యాయని స్థానిక గృహ నిర్మాణశాఖ అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయి బిల్లులు చెల్లించారన్నారు. లబ్దిదారులు ఆందోళన చెందకుండా ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సొంత ఇంటి కలని సాకారం చేసుకోవాలని గృహనిర్మాణ శాఖ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశించారని ఆ శాఖ సిబ్బంది తెలిపారు.

,రీజనల్ కోఆర్డినేటర్లులతో విస్తృతస్థాయి సమావేశం

విశాలాంధ్ర-అడ్డతీగల: తాడేపల్లిలో బుధవారం పార్టీ కార్యాలయంలో జగన్ గారి అధ్యక్షతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు,ఎంపీలు, ఎమ్మెల్యేలు,నియోజకవర్గ కోఆర్డినేటర్లు, పార్లమెంట్ కోఆర్డినేటర్లు,పార్లమెంట్లు ఇన్చార్జిలు,రీజనల్ కోఆర్డినేటర్లులతో విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం,అలాగే ఈ ప్రభుత్వము నిరంకుశ వైఖరిని ప్రజల్లోకి ఏ రకంగా తీసుకెళ్లాలో దిశ దశ నిర్దేశించారు. ఈ రాష్ట్రస్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశ్వస్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్.ధనలక్ష్మిగారు పాల్గొని పలు కార్యక్రమాల గురించి వివరించి తెలిపారు.

నేటి నుండి వృద్ధులకు రేషన్ డోర్ డెలివరీ

విశాలాంధ్ర-వై.రామవరం: వై.రామవరం మండలంలో నేటి నుండి 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటింటికీ రేషన్ సరుకులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు.బుధవారం రేషన్ డీలర్ల తో సమావేశం నిర్వహించి వారికి సూచనలు చేశారు.మండలం లో మొత్తం 8759 రేషన్ కార్డులు కు 65 సంవత్సరాలు దాటిన వారు 476 మంది ఉన్నారన్నారు.వీరందరికి ప్రతి నెల 26 నుండి ఐదు రోజుల పాటు రేషన్ సరుకులు డోర్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశించారు.

మాదక ద్రవ్యాల మత్తుకు చిత్తు కావొద్దు.

- డ్రగ్స్ కు దూరంగా ఉండండి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయండి- ఎస్సై సంతోష్ కుమార్

విశాలాంధ్ర-వి. ఆర్. పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్ సాయి రమణ అధ్యక్షతన ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వచ్ఛ సంకల్పం కార్యక్రమము సందర్భంగా విద్యార్థులకు పరిజ్ఞ నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరదా కోసం యువత, విద్యార్థులు డ్రగ్స్ అలవాటు చేసుకుని వాటికి బానిసలై ఎంతోమంది స్టూడెంట్స్ తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని ,డ్రగ్స్ కు దూరంగా ఉండి వారి జీవితాలను చక్కని బాటలు వేసుకోవాలని ఆయన అన్నారు. మాదకద్రవ్యాల వాడకం వద్దు ఉజ్వల భవిష్యత్తు ముద్దు అంటూ విద్యార్థులకు నినాదం ఇచ్చారు , మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలు మాదక ద్రవ్యాలు రవాణా చేసిన అమ్మిన వారి యోగించిన చట్టప్రకారం శిక్షార్హులని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జెనిన్ పోలీస్ సిబ్బంది , ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శివప్రసాద్ , అతిథియోధ్యాపకులు జి వెంకటేశ్వర్లు మురళీ దొర ,వి లక్ష్మయ్య, ఎస్ నరసింహారావు, సత్యనారాయణ ఎలిసా, జి .శివ విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్వీనగర్ పాలగెడ్డ అంతరాష్ట్ర రోడ్డు గోతులు కప్పించిన పోలీసులు



విశాలాంధ్ర-సీలేరు: జీకేవీధి మండలం ఆర్వీనగర్ పాలగెడ్డ అంతరాష్ట్ర రోడ్డు విషయంలో ఎవరూ పట్టించుకోకపోవడం పోలీసులు అధికారులు మేమున్నామంటూ ముందుకు వచ్చారు. ఆర్వీ నగర్ నుంచి లంకపాకల వరకు కొంతవరకు పెద్దపెద్ద గోతులు చింతపల్లి ఏఎస్పీ, జీకేవీధి సిఐ కప్పించారు. ఈ మేరకు ఆర్వీనగర్ పాలగెడ్డ రోడ్డు సాధన కమిటీ ఆధ్వర్యంలో ఇద్దరు అధికారులను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కారే శ్రీనివాస్, జనసేన మండల కార్యదర్శి సిద్ధార్థ మార్పు, సీలేరు సర్పంచ్ పాంగి దుర్గో, దుప్పులవాడ మాజీ సర్పంచ్ ఎల్లన్న రాము, గుమ్మిరేవుల మాజీ సర్పంచ్ పూజారి బాబురావు, గాలికొండ సర్పంచ్ బుజ్జిబాబు, దారకొండ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంబాబు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 8 మందికి 10.000 జరిమానా

విశాలాంధ్ర-ముక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో ఇటీవల కాలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఎనిమిది మందికి సాలూరు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఒక్కొక్కరికి పదివేల రూపాయల జరిమానాను బుధవారం విధించినట్లు ఎస్సై ఎం వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టు బడితే జరిమానా తో పాటు జైలు శిక్ష తప్పదని మెజిస్ట్రేట్ ఎనిమిది మందిని హెచ్చరించారని భవిష్యత్తులో మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడితే లైసెన్సు జీవితకాలం నిషేధిస్తారని హెచ్చరించారన్నారు .మండల ద్విచక్ర వాహన చో ధకులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి



విశాలాంధ్ర-జియ్యమ్మవలస : రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టు కొని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్.కార్తీక్ అన్నారు. బుధవారం మండలంలో గల పెద బుడ్డిడి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ సీమల సుజాత అధ్యక్షతన జరిగిన మెగా ఉచిత వైద్య శిబిరంలో ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండటం ముఖ్యంగా దోమల ప్రభావం అధికంగా ఉన్నందువలన మలేరియా జ్వరాలు విజృంభించే అవకాశాలు ఎక్కువ ఉంటాయని ప్రతి ఇంట్లో మస్కిటో మేట్స్ గాని జెట్ కాయిల్స్ దోమతెరలు గాని ఉపయోగించుకొని కాచి చల్లార్చిన నీటిని త్రాగి తగు జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ వైద్య శిబిరానికి పలు అనారోగ్య సమస్యలతో వచ్చిన 62 మందికి పరీక్షలు జరిపి వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య శిబిరానికి వచ్చిన పలు వ్యాధులకు సంబంధించిన ఉచిత వైద్య సేవలను అందించి ఉచిత మందులను అందించారు. ఈ కార్యక్రమం లో గుంట్రెడ్డి సురేష్ ఎమ్ పి హెచ్ డబ్ల్యు (మేల్) మేఘన (ఎమ్ ఎల్ హెచ్ పి) పి అనసూయ, ఏ ఎన్ ఎమ్ రెడ్డి పల్లవి ఎ ఎన్ ఎమ్ కె శారద ఆశావర్కర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ పరీక్షకు 162 మంది విద్యార్థులు

విశాలాంధ్ర-సీతంపేట: డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ విజయవాడ వారి ఆదేశం ప్రాప్తికి సీతంపేట పరిధిలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు సూపర్ 50 ప్రత్యేక బ్యాచ్ నిర్వహించడం కోసం ఎంపిక పరీక్ష ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలుర సీతంపేట లో నిర్వహించారు. ఈ పరీక్షలో 162 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షా సెంటర్ ను ప్రాజెక్ట్ అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డి పరిశీలించారు. స్టేట్ పరిశీలకులు టి.శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ అన్నదొర, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ జి రామ్ మోహన్ రావు, ఏ ఎం ఓ కోటి బాబు, సీఎం ఓ చిరంజీవులు, జిసిడిఓ రామ్మా, పిఎంఆర్సి కోఆర్డినేటర్ ముకుంద రావు, ప్రధానోపాధ్యాయులు, వందరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.